ఉయ్యూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దేవభక్తుని చక్రవర్తి



కానూరు సనత్‌నగర్‌లో...



రామవరప్పాడులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ప్రజల గుండెల్లో కొలువున్న దేవుడు వైఎస్సార్

పెనమలూరు: చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా ప్రజల గుండెల్లో కొలువున్న దేవుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి అన్నారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా యనమలకుదురు గౌడ రామాలయం సెంటర్‌లో మంగళవారం తాడిగడప మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షుడు మరీదు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చక్రవర్తి పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.



కంకిపాడులో పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దేవభక్తుని చక్రవర్తి



కంకిపాడు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కోలవెన్ను ఆదర్శ పాఠశాలలో నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేస్తున్న నక్కా శ్రీనివాసరావు



కోడూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైస్ ఎంపీపీ చందు రమాదేవి



రేమల్లేలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పార్టీ నాయకులు



రంగన్నగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పార్టీ నాయకులు

కార్యక్రమంలో పార్టీ నేతలు పి.రాఘవరావు, గుమ్మడి విజయ్‌కుమార్, మరీదు శ్రీనివాసరావు, షేక్ అష్రఫ్, యార్లగడ్డ వీరబాబు, గుమ్మడి అన్వేష్, ఫజల్ హక్, పున్నారావు, ఆదిశేషారావు పలువురు పాల్గొన్నారు. గ్రామంలో అనేక ప్రాంతాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించి పేదలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి కాసాని ఫణి ఆధ్వర్యంలో మధుమాధవ్, వినయ్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు. కానూరు సనత్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరంకిలో దేవభక్తుని చక్రవర్తి మహానేత విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో చిన్నారి, బొర్రా శివాజీ, అద్దేపల్లి చందు, నల్లమోతు జీవన్, వీరబాబుయాదవ్, మేడిశెట్టి శివశంకర్, మోహన్‌రావు, తోటకూర త్రినాథ్ పాల్గొన్నారు. పోరంకి చినదళితవాడలో పార్టీ నేతలు చుండూరు శేఖర్‌బాబు, అక్కిదాసరి రవికుమార్, కొప్పుల జాన్, కొప్పుల వరప్రసాద్, యాకోబు పాల్గొన్నారు.

పెనమలూరులో..

పెనమలూరులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మరీదు విజయ్‌కుమార్, నేతలు మండూరు కోటేశ్వరరావు, అన్నపురెడ్డి వీరాంజనేయులు, దేవరపల్లి రవి, మానికొండ సూర్యతేజ, కొడాలి శ్రీధర్, బాణావత్ వెంకటేశ్వరరావు, తాళ్లూరి అజయ్, మరీదు గురుప్రసాద్ పాల్గొన్నారు. గోసాలలో సర్పంచి సంగెపు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పోలవరపు రవి మహానేత విగ్రహానికి పూలమాలలు వేశారు. గంగూరులో మాజీ సర్పంచి నందేటి దేవమణి, అబ్దుల్ గని, ఇస్మాయిల్ షరీఫ్, పి.రాజేష్, సీహెచ్ సుబ్బారావు, రహీమ్‌ఖాన్, ఇలియాస్, పండు తదితరులు పాల్గొన్నారు.

వణుకూరులో...

పెనమలూరు: వణుకూరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. పార్టీ నాయకులు చక్క గోపీ, గద్దల రాజా, వణుకూరు నాగరాజు, ఇంటూరి శ్యామ్‌సుందర్, శివయ్య, కోటయ్య, కిషోర్ పాల్గొన్నారు.

గన్నవరంలో...

గన్నవరం: స్థానిక దళితవాడలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు కలపాల డేవిడ్‌రాజు, నిడమర్తి రామారావు, తిరివీధి వెంకయ్య, రాచేటి రూతమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేసరపల్లిలోని అంబేద్కర్‌నగర్, బీజేఆర్ నగర్, బంకు బజార్, ఎన్‌హెచ్ బైపాస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, వైస్ ఎంపీపీ సాతులూరి శివనాగరాజకుమారి పూలమాలలు వేశారు.

తేలప్రోలులో...

తేలప్రోలు(గన్నవరం): ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఆరు ప్రాంతాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ మండల అధ్యక్షుడు వింత శంకరరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వింత శ్రీనివాసరెడ్డి, గుంటక శ్రీహరిరెడ్డి, సర్పంచి లాం దిబోరా, ఉపసర్పంచి వింత ఆదినారాయణరెడ్డి(నాని) పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హరిజనవాడ సెంటర్‌లో అన్నదానం నిర్వహించారు.

పలు గ్రామాల్లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం ఎనికేపాడులో గ్రామ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ గౌడ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాదు శివరామకృష్ణ, సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, కోనేరు సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వార్డు సభ్యుడు రాచమళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ గంగుల శ్రీను, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం బాటసారులకు పులిహోర పంపిణీ చేశారు. ప్రసాదంపాడు ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్. వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దూరు రత్నం, మాజీ సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, పలువురు వార్డు సభ్యులు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామవరప్పాడులో ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు, పేరంటాలమ్మ ఆలయ మాజీ చైర్మన్ బోయిన భాను ప్రదీప్, సోషల్ మీడియా కన్వీనర్ మెండె సుధాకర్, పలువురు వార్డు సభ్యులు, మహిళలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిడమానూరు మూడు బొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్, అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాటసారులకు బిర్యానీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ పరిమి వంశీ, పరిమి విష్ణు పాల్గొన్నారు.

కంకిపాడులో....

కంకిపాడు: కంకిపాడు సినిమాహాలు సెంటరు, కంకిపాడు రంగా విగ్రహం సెంటరు, ఈడుపుగల్లు ప్రధాన సెంటరులో నిర్వహించిన కార్యక్రమాల్లో దేవభక్తుని చక్రవర్తి పాల్గొని మహానేతకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, మహిళా విభాగం రాష్ట్ర నేత రామినేని రమాదేవి, ముఖ్య నేతలు పిడికిటి రామకోటేశ్వరరావు, ప్రతివాద రాఘవరావు, మాదు రాఘవేంద్రరావు, తాళ్లూరి మరియబాబు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కంకిపాడు రంగా విగ్రహం సెంటరులో పార్టీ మండల కార్యదర్శి భీమవరపు నాగిరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షుడు కోనా కిషోర్, టొక్కెం సతీష్‌కుమార్, ముఖ్యనేతలు మేదంట్రావు కుటుంబరావు, తంబాబత్తుల ఓంకారం, నర్రా రమేష్‌బాబు, కె.వజ్రాలు తదితరులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో భీమవరపు రమేష్‌రెడ్డి, భీమవరపు రాజగోపాల్‌రెడ్డి, బీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, బీహెచ్ గిరిరెడ్డి, జొన్నల కోటిరెడ్డి, బీహెచ్ లక్ష్మణ్‌రెడ్డి, బొట్ట వినోద్‌రెడ్డి, భరత్‌రెడ్డి, కట్టుకోలు రవిరెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు. కోలవెన్నులో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నేత నక్కా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యురాలు తోకల ఉమాదేవి, స్థానిక యువత పాల్గొన్నారు. గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షుడు టొక్కెం సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన సెంటరులో, మండపాల సెంటరులో నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ నేతలు పి.పోతురాజు, ఎస్.సంజీవరావు, పి.సునీల్, కోలవెన్ను వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈడుపుగల్లు ప్రధాన సెంటరులో మాజీ సర్పంచ్ మాదు అరుణ్‌కుమార్, ఎంపీటీసీ బూరగ బాలాజీ, నాయకులు కర్రా జోజ్ మేరీ, బిళ్లా వెంకటేశ్వరరావు, నాగదేశి బాలకృష్ణ, మాదు కిషోర్, మాదు నాగహరీష్, తదితరులు పాల్గొన్నారు. ఉప్పలూరులో పార్టీ నేతలు బందెల సుబ్బారావు, మాగంటి శ్రీనివాసరావు, లాం భాగ్యరాజు, కలపాల ప్రభాకర్, నిమ్మకూరు రామారావు, నెరుసు నాని, నెరుసు శ్రీమన్నారాయణ, తారక్, హరికృష్ణ, పల్లపు సురేష్ పాల్గొన్నారు. మంతెన గ్రామంలో రాష్ట్ర బీసీ సెల్ నేత కొండవీటి సుబ్బారావు, గ్రామ అధ్యక్షుడు వీరంకి రాంబాబు, సర్పంచ్ వీరంకి వెంకట రమణ పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

ఉయ్యూరు/ఉయ్యూరురూరల్: ఉయ్యూరు పట్టణంలోని దళితవాడ, బస్టాండు సెంటరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని బోళ్లపాడు, పెద ఓగిరాల గ్రామాల్లో వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. యువత, అభిమానులతో కలిసి దేవభక్తుని చక్రవర్తి ర్యాలీగా వెళ్లి మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆకునూరులో అభిమానులు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పార్టీ ముఖ్యనేతలు జంపాన కొండలరావు, షేక్ అబు కలాం, దాసే రవి, సోలే సురేష్‌బాబు, పెనుమూడి సంజయ్, పాలడుగు శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన వైఎస్సార్‌కు ఘన నివాళి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. కోడూరుపాడులో వైస్ ఎంపీపీ చందు రమాదేవి, శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైస్ ఎంపీపీ చందు రమాదేవి దాదాపు 200 మందికి స్వీట్లు పంపిణీ చేశారు. కొయ్యూరులో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొల్లి చిట్టిబాబు ఆధ్వర్యంలో, రేమల్లేలో సర్పంచ్ చొటపల్లి భారతి, వీరవల్లిలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడెబోయిన బాబి, రంగన్నగూడెంలో పార్టీ నేత కసుకుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్సార్



నున్నలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

నున్న(విజయవాడరూరల్): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మెచ్చిన పరిపాలన అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ యర్కారెడ్డి నాగిరెడ్డి అన్నారు. నున్న గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తొలుత వైఎస్సార్ విగ్రహానికి గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, గ్రామ సర్పంచి కాటూరి సరళ, మాజీ సర్పంచి కర్రె విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు కొరప్రోలు రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు భీమవరపు శివరామిరెడ్డి, అంగజాల హనుమ, జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు బొమ్మిన శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ గద్దం కుమార్, దండు సుబ్రహ్మణ్యంరాజు, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం రంగా బొమ్మ వద్ద, రావి చెట్టు సెంటర్, కోటకట్ట సెంటర్లలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. సాయంత్రం చెరువు సెంటర్లో 1500 మందికి అన్నదానం చేశారు.

పాతపాడు గ్రామంలో...

పాతపాడులో దేవగిరి ఓంకార్‌రెడ్డి, కలపాల అబ్రహం వేర్వేరుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. పి.నైనవరంలో గ్రామ పార్టీ కన్వీనర్ డీవీఆర్, గ్రామ సర్పంచి బట్ట సోమయ్య నెహ్రూబొమ్మ సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబాపురం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

గన్నవరంరూరల్: చిరస్మరణీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి కొనియాడారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం వీరపనేనిగూడెం గ్రామంలో ఉన్న మూడు వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలసి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా సెంటర్‌లలో అన్నదానం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి పద్మావతి, సర్పంచ్ ఆరేపల్లి జేజమ్మ, ఉపసర్పంచ్ బండి నాగసాంబిరెడ్డి, నాయకులు నందిపాటి సుబ్బారెడ్డి, కుప్పిరెడ్డి సాంబిరెడ్డి, బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, బత్తుల లోకేశ్వరరెడ్డి, కుప్పిరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, టి.శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల పానకాలు, తియ్యగూర వాసురెడ్డి, ఆరుమళ్ల కమలనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సూరంపల్లి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రత్తిపాటి రాజా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు పులపాక రమేష్, సామియేలు, గుడ్డేటి రాజు, మందా జాకీన్ పాల్గొన్నారు.



గోసాలలో...



ప్రసాదంపాడులో నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు



ఎనికేపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాదు శివరామకృష్ణ, కోనేరు సుబ్బారావు, సర్పంచ్ పూర్ణ



నిడమానూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ శీలం రంగారావు, పరిమి వంశీ తదితరులు



కంకిపాడు రంగా విగ్రహం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవభక్తుని చక్రవర్తి



తేలప్రోలులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



ఆకునూరులో మహానేత వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు



పెనమలూరులో...



యనమలకుదురులో...



వీరపనేనిగూడెం సెంటర్‌లో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ , సర్పంచ్ , ఎంపీటీసీ, పార్టీ నాయకులు

క్లుప్తంగా

యూరియా నిల్వల తనిఖీ



గన్నవరం: మండలంలోని బుద్ధవరం, గన్నవరంలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్), ప్రైవేట్ ఎరువుల దుకాణాలను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎం.సునీల్, మండల వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ నేతృత్వంలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ సునీల్ మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో అన్ని పీఏసీఎస్‌లు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. యూరియా ఇతర ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ శాఖకు తెలియజేయడంతో పాటు ఈ-పాస్ మిషన్‌లో నమోదు చేయాలని సూచించారు.

యూరియాకు ప్రత్యామ్నాయ ఎరువులు వాడండి

పెనమలూరు: యూరియాకు బదులుగా ప్రత్యామ్నాయ ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి కనకమేడల శైలజ సూచించారు. ఆమె మంగళవారం పెనమలూరు, చోడవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. యూరియా కొరత త్వరలో తీరుతుందని, ఈ లోపు రైతులు అవసరాల మేరకు అమ్మోనియా, కాంప్లెక్స్ ఎరువులు వాడాలన్నారు. బొప్పాయి పంటలో పిండి పురుగు నివారణకు వేప నూనె 5 ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని లేదా క్లోరిపైరిఫాస్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

అభయాంజనేయుని సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దాతలు పర్వతనేని వీర వెంకట విష్ణు వరప్రసాద్, రాధిక దంపతుల సహకారంతో 300 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో పితాని తారకేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అభయాంజనేయుడిని దర్శించుకున్న బీజేపీ చీఫ్ మాధవ్

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మంగళవారం దర్శించుకున్నారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద బీజేపీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి తోట మురళీధర్ నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు మాధవ్‌కు సాదర స్వాగతం పలికారు. అనంతరం మాధవ్ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జేసీబీ డ్రైవరు నిర్లక్ష్యంతోనే బెంచీలు ధ్వంసం

కంకిపాడు: జేసీబీ డ్రైవరు నిర్లక్ష్యం వలనే సిమెంటు బెంచీలు ధ్వంసమయ్యాయని ఈడుపుగల్లు పంచాయతీ కార్యదర్శి చింతా కిరణ్‌కుమార్ తెలిపారు. గత నెల 27న ప్రజాధనం దుర్వినియోగం శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి స్పందించారు. జేసీబీ డ్రైవరు నిర్లక్ష్యం వలనే సిమెంటు బెంచీ ఒకటి పూర్తిగానూ, మరొకటి పాక్షికంగానూ ధ్వంసమయ్యాయన్నారు. నిర్లక్ష్యానికి కారణమైన జేసీబీ డ్రైవరు వద్ద నుంచి రూ.5 వేలు జరిమానాగా వసూలు చేసి పంచాయతీ ఖాతాకు జమ చేశామన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పంచాయతీ అన్ని చర్యలూ తీసుకుంటుందని వివరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనమలూరు: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చెక్కులు పంపిణీ చేశారు. పోరంకిలోని తన కార్యాలయంలో మంగళవారం దాదాపు 50 మందికి రూ.18,51,377 విలువ చేసే చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మారుపూడి ధనకోటేశ్వరరావు, అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకర్‌బాబు, కోయా ఆనంద్‌ప్రసాద్, మునునూరి శ్రీధర్, సంగెపు రంగారావు పాల్గొన్నారు.

పోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు తగదు

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేదప్రజలకు రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు తగవని భారత ఆహార సంస్థ హనుమాన్‌జంక్షన్ గిడ్డంగి మేనేజర్ డాక్టర్ పి.వి.మల్లికార్జునరావు అన్నారు. బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో పోర్టిఫైడ్ బియ్యంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పలు అనుమానాలతో పోర్టిఫైడ్ రైస్‌ను ప్రజలు దుర్వినియోగం చేస్తున్నారని, పోషకవిలువలతో కూడిన ఈ బియ్యంపై అపోహలు విడిచిపెట్టాలన్నారు.

జంక్షన్‌లో ఆటోడ్రైవర్ల భారీ నిరసన ర్యాలీ

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్త్రీశక్తి పథకంతో జీవనోపాధి కోల్పోయిన ఆటోడ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ హనుమాన్‌జంక్షన్‌లో మంగళవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జైభీమ్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రధాన రహదారుల్లో ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించటం ద్వారా హనుమాన్‌జంక్షన్‌లో దాదాపు 600 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. నిత్యం ఆటో ఎక్కే వారిలో దాదాపు 70 శాతం మహిళా ప్రయాణికులే ఉంటారని, అలాంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటంతో ఆటోలు పూర్తిగా ఖాళీ అయ్యాయన్నారు. ఆటో రుణాలకు వడ్డీలు, ఈఎంఐలు కూడా చెల్లించే పరిస్థితి లేదని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆటోడ్రైవర్ల ఉద్యమం మరింత తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం బాపులపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందించారు.



హనుమాన్‌జంక్షన్‌లో నిరసన ప్రదర్శన చేస్తున్న ఆటో డ్రైవర్లు

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం



పెనమలూరు: పెనమలూరు పల్లిపేటలో మంగళవారం చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. ఫ్రండ్స్ అండ్ ఫ్రండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయకుడి ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE
MEDCHAL- MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
OS.NO. 815 OF 2022
BETWEEN:
Kaatu Srinivasa Rao ...Plaintiff
AND
Devarapalli Shivaleela & 2 others ...Defendants
NOTICE
To,
D.Srinivasa Rao S/o. Not Known, Aged: 50 years, Occ: Constable, R/o. H.No. 1-66, Penamaluru, Krishna District, Andhra Pradesh - 521 139 ..Defendant No-2
That the plaintiff had filed the Suit for Perpetual Injunction against you the Defendant No-2 and others before **Hon'ble Prl. Junior Civil Judge** at Medchal and that as notice through court is not served on you and the Hon'ble court was pleased to order notice to you on 25-08-2025 by way of Paper Publication and posted the matter for your appearance on **22-09-2025 at 10.30 A.M.** either personally or through advocate to answer the claim of the plaintiff falling of which the case will be heard and decided in your absence in accordance with law basing on record.
//By order of the court//
Sd/- G.V.N Babu, Pavan Kumar Palakurthi
Advocates
Off at: G2,Ganesh Nilayam Besides Civil Courts Complex, Medchal.
Cell No: 9948291871